# మేం మళ్ళీ వస్తాం




తోలేటి జగన్మోహన రావు

# మేం మళ్ళీ వస్తాం

తోలేటి జగన్మోహనరావు

**మేం మళ్ళీ వస్తాం**
**Mem Malli Vastham**

**రచన: తోలేటి జగన్మోహనరావు**
Tolety Jaganmohana Rao
Mobille: 9908236747

సర్వహక్కులు రచయితవి
All Rights Reserved

*ప్రథమ ముద్రణ:* ఆగస్టు, 2012
*First Edition:* August, 2012

*ప్రతులు:* 1000
*Copies:* 1000

*వెల:*
*Price:*

*ముద్రణ సహకారం:* **తాళ్లపల్లి మురళీధరగౌడు**
*Book Production:* **T. Muralidhar Gowd**

*ముఖచిత్ర రూపకల్పన:* **అక్రం**
*Cover Design:* **Akram**

*వెనుక అట్ట:* **హంగరీలో ప్రతీఘాత విప్లవ దృశ్యాలు 1956**
*Back Cover:* **Pictures of Hungarian Counter Revolution, 1956**

*ముద్రణ:* **కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్,** హైదరాబాద్
*Printed At:* **Karshak Art Printers,** Hyderabad

ఈ పుస్తకం భారతీయ భాషల సంస్థ మరియు కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి సంస్థ, మానస గంగోత్రి, మైసూరు వారి ఆర్థిక సహాయంతో ముద్రించబడినది. అనుమతి ఉత్తర్వుల నం. ఎఫ్- 51-11(4) 2011-12/తెలుగు/ గ్రాంటు. అనుమతి పొందిన తేది 1, మార్చి 2012.
This Book is published with financial asistance from the Central Institute of Indian Languages (Minsity of Human Resource Development of Higher Education, Govt, of India). Manasa Gangothri, Mysore- 570 006 vide sanction letter. No. F-51-11-(4) 2011-12/Tel/Grnt, dated 1st March 2012 under the Scheme of Grant in Aid.

*ప్రతులకు:*
**తోలేటి జగన్మోహనరావు**
బి-1005
ఫార్ట్యూన్ హైట్స్,
మదీనగూడ, హైదరాబాద్-500 050 ఆం.ప్ర.
& విశాలాంధ్ర, ప్రజాశక్తి,
అన్ని బ్రాంచీలలో ఈ పుస్తకం లభించును.

*For Copies:*
**Tolety Jaganmohana Rao**
B-1005
Fortune Heights
Madinaguda
Hyderabad-500 050, A.P.
& All Branches of Vishalandhra,
Prajashakthi.

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| నా ప్రయాణం | – | 5 |

ఒకటో భాగం

**సోవియట్ యూనియన్, తూర్పు యూరోపు దేశాలలో పరిణామాలు**

| | | |
|---|---|---|
| అక్టోబరు విప్లవం | – | 22 |
| రెండో విప్లవం | – | 28 |
| స్టాలిన్ 'నేరాలు, ఘోరాలు'–1 | – | 34 |
| ట్రాట్ స్కీయిజం | – | 40 |
| సోషలిస్టు నిర్మాణం | – | 43 |
| స్టాలిన్ 'నేరాలు, ఘోరాలు'–2 | – | 47 |
| మాస్కో విచారణలు | – | 55 |
| రెండో ప్రపంచ యుద్ధం | – | 64 |
| టిటోయిజం | – | 69 |
| లెనిన్ గ్రాడ్ కుట్ర | – | 87 |
| డాక్టర్ల కుట్ర | – | 88 |
| 1945 తర్వాత సోవియట్ యూనియన్ | – | 89 |
| స్టాలిన్ యుగం | – | 92 |
| స్టాలిన్ హత్య, అనంతర పరిణామాలు | – | 97 |
| 20వ పార్టీ కాంగ్రెస్ – చైనా కమ్యూనిస్టు పార్టీ | – | 108 |
| మోనిగుహ ప్రశ్న | – | 109 |
| పెట్టుబడిదారీ విధానం వైపు.... | – | 128 |
| ఆఖరి శ్వాస | – | 146 |
| **చైనాలో పరిణామాలు** | **–** | **149** |
| పెద్ద ముందంజ | – | 155 |
| చైనా 'సోషలిస్టు' ఆర్థిక వ్యవస్థలో కేపిటలిస్టులు | – | 168 |
| మహత్తర శ్రామిక వర్గ సాంస్కృతిక విప్లవం | – | 180 |
| మావో ఆలోచన | – | 193 |

సాంస్కృతిక విప్లవానంతర పరిణామాలు - 259

**ఆల్బేనియాలో.....** - **269**

## రెండో భాగం

**మార్క్సిజం అంటే ఏమిటి?** - **273**

చరిత్రలో కమ్యూనిష్టు పార్టీల పాత్ర - 289

చరిత్రలో మహాపురుషుల పాత్ర - 291

చరిత్ర - మానవ స్వభావం - 296

నిరంతరం చలనం - 302

తిరస్కరణ - తిరస్కరణ మళ్ళీ తిరస్కరించబడుతుంది - 305

**సోషలిజం అంటే ఏమిటి?** - **309**

**సోషలిజం - సమస్యలు** -

వెనుకబడిన దేశాలలో సోషలిష్టు విప్లవాలు - 316

సమ సమాజంలో అసమానతలు - 325

సోషలిష్టు సమాజంలో వర్గాలు - వర్గ పోరాటం - 329

నియంతృత్వం - ప్రజాస్వామ్యం - 341

వ్యక్తిపూజ సమస్య - 360

బ్యూరోక్రసీ సమస్య - 362

జాతివాదం - అంతర్జాతీయత - 368

మానవ సమాజ వికాసంలో ఉత్పత్తి శక్తుల పాత్ర - 386

శ్రామికవర్గ పార్టీ, శ్రామిక వర్గ ద్రోహుల పార్టీగా ఎలా మారుతోంది? - 399

**మేం మళ్ళీ వస్తాం** - **401**

**తుది పలుకు** - **412**

# ఒకటో భాగం

'ఎంత అప్రియంగా ఉన్నా వాస్తవాన్ని శిరసావహించాలనీ, ఎంత చేదుగా ఉన్నా వాస్తవం చెప్పడానికి జంకకూడదనీ,నా అనుభవం నాకు నేర్పింది...' – స్టాలిన్.

ఇరవైయవ శతాబ్ద రెండో భాగంలో, అంతర్జాతీయ కమ్యూనిష్టు ఉద్యమంలో అనేక పరిణామాలు సంభవించాయి. 1991లో సోవియట్ యూనియన్, దానితో పాటు ముందూ వెనుకా, తూర్పు యూరోపు దేశాలలోని కమ్యూనిష్టు రాజ్యాలూ, కూలిపోయాయి. చైనాలో మావో మరణం తర్వాత, సోషలిజం ముసుగులో పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరణ జరిగింది. అమెరికన్ సామ్రాజ్యవాద సాయుధ శక్తిని ఎదిరించి ఓడించిన వీర వియత్నాం, డాలర్ దాడిని ఎదుర్కోలేకపోయింది. ఉత్తర కొరియాలో, మార్క్సిజం స్థానంలో కిమ్ ఇల్ సుంగిజం ప్రచారంలో ఉంది. క్యూబాలో సోషలిష్టు ప్రభుత్వం అనేక ఒడిదుడుకులకు లోనవుతూ దినదిన గండం నూరేళ్ళ ఆయుష్షులా ఉంది. వయోవృద్ధుడు కాస్ట్రో తర్వాత క్యూబా ఎటు నడుస్తుందో తెలియదు. కూలిపోయిన సోషలిష్టు శిబిరానికి వెలుపలనున్న అనేక దేశాలలో కమ్యూనిష్టు పార్టీలు, పేర్లూ, జెండాలు, దిశలూ, మార్చి వేశాయి. ఒకనాడు ప్రపంచ శ్రామిక వర్గానికి ఆశాదీపంగా నిలిచిన కమ్యూనిష్టు ఉద్యమం నేడు కొడిగట్టిపోయింది. మన మనసు అంగీకరించినా, అంగీకరించకపోయినా, నేటి వాస్తవ పరిస్థితి ఇది.

ప్రపంచం మొత్తంమీద పెట్టుబడిదారీ విధానం ఎన్నడూ లేనంత బలంగా ఉన్నట్లు కనుపిస్తూ, సోషలిజం దాదాపు అంతమైంది అనిపిస్తున్న ఈ సమయంలో సోషలిజానికి, మార్క్సిజానికి భవిష్యత్తు ఉందా అనే సందేహం జన సామాన్యంలో కలుగుతోంది. ఈ పరిణామాల తర్వాత, 'మార్క్సిజం మరణించింది' అనే మాట తరచు వినిపిస్తోంది. (మాజీ అభ్యుదయ) కవి గజ్జెల మల్లారెడ్డిగారు, 'నలభై దేశాలలో మార్క్సిష్టు విత్తనం చల్లబడింది. నలభై దేశాలలోనూ మొలకెత్తలేదు. తప్పు విత్తనానిదా? క్షేత్రానిదా?' అని ప్రశ్నించారు. మల్లారెడ్డి గారే కాదు, కొంతమంది కమ్యూనిష్టు అభిమానులు కూడా, తమ ప్రైవేట్ సంభాషణలలో ఇలాంటి అభిప్రాయాలను వ్యక్తం చెయ్యడం జరుగుతోంది.

సమసమాజం అన్నది ఆచరణ సాధ్యం కాని ఒక ఆదర్శమేనా? పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం లేదా? మార్క్సిష్టు సిద్ధాంతంలో ఏ లోపం లేకపోతే సోషలిష్టు వ్యవస్థ ప్రపంచ వ్యాపితంగా ఎలా కూలిపోయింది? ప్రజలలో ఇల్లాంటి అనేక సందేహాలున్నాయి. కీలకమైన ఈ ప్రశ్నలకు మార్క్సిష్టులు ఇస్తున్న సమాధానాలు అసంతృప్తికరంగా ఉంటున్నాయి.

సోవియట్ యూనియన్ లో పెట్టుబడిదారీ పునరుద్ధరణ 1970ల నాటికే జరిగినా, చివరి క్షణం వరకూ రష్యాలో సోషలిజం ఉందని కొన్ని కమ్యూనిష్టు పార్టీలు ప్రచారం చేశాయి. నేటి చైనాలో పెట్టుబడిదారీ నియంతృత్వం ప్రజలను దారుణంగా అణచి వేస్తుంటే, అక్కడ కమ్యూనిష్టు పార్టీ నాయకత్వంలో మార్కెట్ సోషలిజం అద్భుత పురోగతిని సాధిస్తోందనీ, సోషలిజం ఇంకా జీవించే ఉందనీ, ప్రజలను నమ్మించడానికి మరికొన్ని కమ్యూనిష్టు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి.

సోవియట్ యూనియన్ కూలిపోవడానికి గోర్బచేవ్, ఎల్సిన్ లాంటి వ్యక్తుల ద్రోహం కారణంగా చెప్పడం జరుగుతోంది. చరిత్రలో వ్యక్తుల పాత్ర ముఖ్యమైనదే, కాని వ్యక్తులు ఆ నాటి సామాజిక శక్తులకు ప్రతినిధులు మాత్రమే. సోషలిష్టు వ్యవస్థ కూలిపోవడానికి కారణమైన శక్తులేమిటో వెల్లడి చెయ్యకుండా, కేవలం వ్యక్తుల చర్యలు చూపించి, మహత్తరమైన మార్పులు వారి వల్లే సంభవించాయనడం మార్క్సిజం కాదు.

సోవియట్ యూనియన్ కూలిపోవడానికి వీరు చెప్పే మరో కారణం సామ్రాజ్యవాదుల కుట్ర. సోవియట్ యూనియన్ ఊపిరి పోసుకున్న నాటినుంచీ సామ్రాజ్య వాదులు దానిని నాశనం చెయ్యాలని చూశారు. అంతర్యుద్ధంలో, దురాక్రమణ యుద్ధాలలో కనీవినీ ఎరుగని నష్టానికి గురయినా, ఆ నాటి కమ్యూనిష్టులు తలవంచక పోరాడి విజయం సాధించారు. కాని అదే కమ్యూనిష్టులు, 1991లో సోవియట్ యూనియన్ కూలిపోతుంటే, నిస్సహాయంగా ఎందుకుండిపోయారు? హిట్లర్ జర్మనీ మెరుపుదాడి చేసినప్పుడు, 'గర్జించి, గాండ్రించి, పర్జన్య శంఖం పలికించిన' రష్యా, కుక్కిన పేనులా, మూలుగైనా లేకుండా ఎలా చచ్చిందో ఈ కుట్ర సిద్ధాంతం వివరించలేదు.

బయటనుంచి జరుగుతున్న కుట్రలతో చేతులు కలిపే శక్తులు సోషలిష్టు సమాజంలో బలంగా ఉన్నప్పుడే ఆ కుట్రలు సఫలమవుతాయి. సోషలిష్టు సోవియట్ యూనియన్‌లోనే చాలా బలమైన సోషలిష్టు వ్యతిరేక శక్తులు ఉంటేనే తప్ప, సామ్రాజ్యవాదుల కుట్ర విజయం సాధించలేదు. అందుచేత, సోవియట్ యూనియన్ కూలిపోవడానికి సామ్రాజ్యవాదుల కుట్ర ప్రధాన కారణంగా చూపించడం కూడా సరికాదు.

మరికొంతమంది మార్క్సిష్టులు చూపించే మరో కారణం, సోషలిజం నిర్మాణంలో జరిగిన కొన్ని పొరపాట్లు. ప్రతీ కమ్యూనిష్టు పార్టీలోనూ, ఆ నాటి పరిస్థితుల అవగాహనా లోపం వల్ల పొరపాట్లు జరుగుతూనే ఉంటాయి. 'మనం తప్పులు చేశామనీ, అనేక తప్పులు చేస్తూనే ఉంటామనీ, అనేక అపజయాలు పొందుతున్నామనీ క్షణం కూడా మరచి పోకూడదు... మనం తప్పులు సరిదిద్దుకోడానికీ, అపజయాలను విజయాలుగా మార్చడానికీ, అవిరామంగా కృషి చేస్తూనే ఉంటాం,' అన్నాడు లెనిన్. లెనిన్ కాలంలో కూడా, రష్యన్ కమ్యూనిష్టు పార్టీలో అనేక పొరపాట్లు జరిగాయి. పొరపాట్లు సరిదిద్దుకుని, పార్టీ అడుగు ముందుకు వేసింది. తప్పుడు అవగాహన ఫలితంగా పొరపాట్లు జరగడం,

అవి సరిదిద్దుకుని ముందడుగు వెయ్యడం, నిరంతర పరిణామమే. ఈ కారణం వల్ల సోవియట్ యూనియన్ కూలిపోయిందనడం కూడా సరికాదు. ఒక వేళ సోవియట్ యూనియన్‌లో సోషలిష్టు వ్యవస్థ నాయకత్వ పొరపాట్ల ఫలితంగా కూలిపోయిందనుకున్నా, చైనాతో సహా, దాదాపు అన్ని సోషలిష్టు రాజ్యాలలోనూ, ఈ 'పొరపాట్లు' అనివార్యంగా ఎందుకు జరిగాయో, ఈ వాదన వివరించలేదు.

కమ్యూనిష్టులు, సోషలిష్టు వ్యవస్థ పతనానికి మూలకారణాలలోకి పోకుండా, ఎవ్వరినీ నమ్మించలేని నిస్సారమైన వాదనలు చేస్తుంటే, పెట్టుబడిదారీ మేధావులూ, కొంతమంది 'మార్క్సిష్టు సానుభూతిపరులు', మానవ ప్రవృత్తి పేరుతో, మరో వైపునుంచి దాడి చేస్తున్నారు. మార్క్సు, మానవ స్వభావాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఒక ఆదర్శ సమాజం నిర్మిద్దామనుకున్నాడనీ, ఆ ఆదర్శ సమాజంలో ఉండేది కూడా (సహజంగా) కుటిలుడైన మానవుడే కాబట్టి ఆ సమాజం కూలిపోయిందనీ, అంటున్నారు. స్వార్థం, వంచన, దుర్మార్గం అన్నది మానవ స్వభావం అనీ, ఎటువంటి వ్యవస్థలోనైనా ఈ మానవ స్వభావం ఇలాగే ఉంటుందనీ, అంటున్నారు. స్వార్థం, మోసం అన్నది బూర్జువా ద్వితీయ ప్రకృతిగా ప్రచారం చేసిన కమ్యూనిష్టులు, సోషలిష్టు సమాజంలో, కమ్యూనిష్టు పార్టీలలో, ఆ స్వార్థం, మోసం ఎలా ఉన్నాయో, శాస్త్రీయంగా వివరించడంలో విఫలమైనందువలన, సోషలిష్టు శిబిరం కూలిపోయిన తర్వాత, చాలా మంది ప్రజలు ఈ మానవ స్వభావ సిద్ధాంతాన్ని నమ్ముతున్నారు.

మరికొంతమంది మార్క్సిష్టు సానుభూతిపరులు, మార్క్సిజం సిద్ధాంతం సరియైనదేననీ, ఆచరణలో లోపం వల్లనే సోషలిష్టు వ్యవస్థ కూలిపోయిందనీ, అంటున్నారు. ఇది పాక్షికంగా మాత్రమే వాస్తవం. ఈ వాదన ఇలా కొనసాగిస్తే మనుషులందరూ అన్నదమ్ముల్లా కలసిమెలసి ఉండాలనే గాంధీయిజం లాంటి సిద్ధాంతాలూ కూడా లోపరహితమైనవే, కాని ఆచరణలో లోపాల వలన అవి సత్ఫలితాలనివ్వడం లేదనవచ్చు.

సోషలిష్టు వ్యవస్థ ఎందుకు, ఎలా కూలిపోయిందో, సహేతుకంగా వివరించకుండా, కమ్యూనిష్టులు ఇస్తున్న పడికట్టు నినాదాలు ఎవరినీ ఆకర్షించలేకపోతున్నాయి. ఇవ్వాళో, రేపో కూలిపోయే కార్మిక రాజ్యం కోసం వర్గ పోరాటాలు, రక్త పాత విప్లవాలు ఎందుకు అని ప్రజలు అంటున్నారు. 'మా భుజాలమీద సవారీ చేస్తూ పదవుల్లోకి వచ్చిన కమ్యూనిష్టులు, పదవీ వ్యామోహులై తపోభ్రష్టులవడం, మేం చూస్తున్నాం. ఏ ఊహల స్వర్గం నిర్మించడానికి మేం త్యాగాలు చెయ్యాలి,' అని అడుగుతున్నారు. ఎవ్వరు వచ్చినా ఏం చేసేది లేదని, నిస్పృహలోకి జారిపోతున్నారు.

సోషలిష్టు ఉద్యమ పతన సమస్యను పరిశీలించడానికి మనం సోషలిష్టు ఉద్యమాన్ని స్థూలంగా రెండు దశలుగా విభజిద్దాం. మొదటి దశ, అంటే 1917నుంచి 1953లో

స్టాలిన్ మరణం దాకా, పురోగమన దశ. రెండవదశ – 1953 నుంచి నేటి దాకా – సోషలిష్టు ఉద్యమ తిరోగమన దశ. దీనర్థం పురోగమన దశలో అపజయాలు లేవని కాని, తిరోగమన దశలో కొన్ని విజయాలు లేవని కాని కాదు– ఒక నిర్దిష్ట కాలంలో సోషలిష్టు ఉద్యమ ప్రధాన దిశను గుర్తించడం మాత్రమే.

1917నుంచి సామ్రాజ్యవాద వ్యతిరేక విప్లవాల, విముక్తి పోరాటాల యుగం ప్రారంభమైంది. అక్టోబరు మహా విప్లవంలో, శ్రామిక వర్గ నాయకత్వంలో, రష్యాలో ప్రథమ సోషలిష్టు రాజ్యం ఏర్పడింది. 1953లో స్టాలిన్ మరణించే నాటికి, సోవియట్ యూనియన్ ఒంటరిగా లేదు. సోషలిష్టు శిబిరం ఏర్పడింది. చైనాలో కమ్యూనిష్టులు అధికారంలోకి వచ్చారు. తూర్పు యూరోపు దేశాలు కమ్యూనిష్టు పాలన కిందకు వచ్చాయి. ప్రపంచంలో మూడోవంతు సోషలిజం కిందకు వచ్చింది. భారత దేశంలాంటి అనేక దేశాలు, సామ్రాజ్యవాద సంకెళ్ళు తెంచుకుని స్వతంత్రం సంపాదించుకున్నాయి. మరిన్ని దేశాలలో విముక్తి పోరాటాలు జరుగుతున్నాయి. ప్రపంచమంతా సోషలిజం పేరు మారు మోగుతోంది. కొత్తగా స్వతంత్రం సంపాదించుకున్న దేశాలకు సోషలిజం ఆదర్శమవుతోంది. మన దేశంలో కూడా నెహ్రూగారు, తన సంకర ఆర్థిక విధానానికి, మన కమ్యూనిష్టులు పొంగిపోయేలా, 'సోషలిష్టు తరహా సమాజం', అని ముద్దు పేరు పెట్టారు.

అక్టోబరు విప్లవంతో విరుచుకు పడిన ఈ సోషలిష్టు కెరటం వెనక్కు ఎలా మళ్ళింది? అసలు, సోషలిష్టు శిబిర అంతానికి ఆరంభం ఎప్పుడు మొదలైంది?

విచారకరమైన విషయం ఏమిటంటే, గత అర్ధ శతాబ్దంగా సోషలిష్టు శిబిరంలో ఇన్ని మహత్తరమైన మార్పులు జరిగినా, ఇంతవరకూ ఒక సమగ్రమైన, సంతృప్తికరమైన, సైద్ధాంతిక విశ్లేషణ రాలేదు. దీనికి కారణం, ప్రతీ కమ్యూనిష్టు పార్టీ రివిజనిష్టు ధోరణిలోనో, అతివాద ధోరణిలోనో, కొట్టుకుపోవడం అయి ఉండవచ్చు. వాస్తవాలను తమ తమ సిద్ధాంతాలకు అనుగుణంగా వక్రీకరించే ప్రయత్నమే తప్ప, వాస్తవాలమీద ఆధారపడి, నిజాయితీగా చెయ్యాల్సిన మార్క్సిష్టు విశ్లేషణ వీరి సిద్ధాంతాలలో కనుపించదు. కొంతమంది మార్క్సిష్టు మేధావులు, కొన్ని కమ్యూనిష్టు పార్టీలు, సోషలిష్టు ఉద్యమ పతనానికి సంబంధించిన కొన్ని అంశాల మీద తమ అభిప్రాయాలు వెల్లడించినా, నాకు తెలుసున్నంత వరకూ, సమగ్రంగా, మొత్తం సమస్యని  వివరించే ప్రయత్నం చెయ్యలేదు. సోవియట్ యూనియన్, చైనాలలోని మార్క్సిష్టు మేధావులు, వారి వారి దేశాలలో సోషలిష్టు ప్రభుత్వ పతనాల గురించి ఏమని ఆలోచిస్తున్నారో బయట ప్రపంచానికి తెలియడం లేదు. అప్పుడప్పుడు కొన్ని రష్యన్ కమ్యూనిష్టు గ్రూపుల డాక్యుమెంట్లు వస్తున్నా, అవి కరపత్రాల స్థాయిలోనే ఉంటున్నాయి కాని, వాటిలో లోతైన మార్క్సిష్టు–లెనినిష్టు విశ్లేషణ కనుపించడం లేదు. మొత్తం సోషలిష్టు ప్రపంచంలో జరిగిన పరిణామాలు వివరంగా తెలిసిన తర్వాత

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1921**

* * *

**Read other books by Tolety Jaganmohana Rao @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Tolety+Jaganmohana+Rao&id=719**